పరామర్శిస్తూ.. భరోసానిస్తూ..

- సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన
- సారంపల్లిలో సాగునీరందక ఎండిన పంటల పరిశీలన
- పలు శుభకార్యాలకు హాజరు
- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రామన్న

సిరిసిల్లలో బీఆర్ఎస్ కార్యకర్త సాయికుమార్‌ను పరామర్శిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వేములవాడ: ఎంపీపీ స్వరూప-మహేశ్‌రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో హాజరైన కేటీఆర్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

సిరిసిల్ల/సిరిసిల్ల రూరల్/సిరిసిల్ల టౌన్, మార్చి 28: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీరందక తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో ఎండిపోయిన పంటపొలాలను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అన్నదాతలు అధైర్యపడొద్దని.. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అలాగే పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఇటీవల పలువురు మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సాయికుమార్‌కు మెరుగైన వైద్యం

జిల్లా కేంద్రంలోని 33వ వార్డుకు చెందిన కార్యకర్త మూడం సాయికుమార్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా, ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గాయపడ్డాడు. ఈ క్రమంలో సాయికుమార్ నివాసానికి కేటీఆర్ వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందిస్తామని భరోసానిచ్చారు.

ప్రకాశ్‌రావుకు పరామర్శ

నమస్తే తెలంగాణ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావును మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ నెల 24న ప్రకాశ్‌రావు తల్లి సావిత్రిబాయి మృతి చెందగా, చీర్లవంచ పరిధిలోని నాయినూరిపల్లిలో కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సావిత్రిబాయి ఆత్మకు శాంతి కలుగాలని కేటీఆర్ ప్రార్థించారు. ప్రకాశ్‌రావుతో పాటు ఆయన సోదరులను పరామర్శించారు.

శుభకార్యాలకు హాజరు..

సిరిసిల్ల పట్టణంలోని పలు శుభకార్యాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సాయిమణికంఠ కల్యాణ మండపంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ కుమారుడు నిఖిల్, కే కన్వెన్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నేత కర్తల నరేశ్, తెలంగాణభవన్‌లో అక్కరపల్లి రాజయ్య కుమారుడు, జీఎన్ ఫంక్షన్‌హాల్‌లో నాయకుడు బల్యాల శ్రీకాంత్, సాయికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నాయకుడు గడదాస్ మహేశ్ వివాహ వేడుకల్లో రామన్న పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తర్వాత వెంకంపేటలోని బీఆర్ఎస్ నాయకుడు కొండ శంకర్ నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నేతలు జక్కుల నాగరాజు, జక్కుల రవీందర్, మాట్ల మధు, పడిగెల రాజు, కొండల్‌రావు, హన్మంతరావు, కమలాకర్‌రావు, రాఘవరెడ్డి, రాజు, శ్రీకాంత్, పరశురాములు, రమేశ్, కోడం సంధ్యారాణి, గనప శివజ్యోతి, ఆంజనేయులు, అమర్‌రావు, చిరంజీవి, ఆగంరావు, మహేందర్, అనిల్‌రెడ్డి, రాజు, శ్రీకాంత్, బొల్లి రామ్మోహన్, ఎండీ సలీం, యూసుఫ్, సత్తార్, మునీర్, అక్రం ఉన్నారు.

ఎంపీపీ గృహప్రవేశ వేడుకకు..

వేములవాడ, మార్చి 28: పట్టణంలోని రెండో బైపాస్ రహదారిలో రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూప-మహేశ్‌రెడ్డి దంపతులు నూతన గృహప్రవేశం వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు లోక బాపురెడ్డి, గూడూరి ప్రవీణ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సీనియర్ నేతలు చీటి నర్సింగరావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య, నాయకులు రామతీర్థపు రాజు, నాగేశ్వరరావు, మాడిశెట్టి ఆనందం, కల్లెడ శంకర్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, వాసాల శ్రీనివాస్, మాడిశెట్టి కృపాల్, పోతు అనిల్, వెంకట్‌రెడ్డి, అంజత్ పాషా, ఎర్రవెల్లి మహేశ్ తదితరులు ఉన్నారు.

నాయినూరిపల్లిలో తెలంగాణ కరీంనగర్ బ్యూరో ఇన్‌చార్జి ప్రకాశ్‌రావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు

సిరిసిల్లలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ కొడుకు వివాహ వేడుకకు హాజరైన కేటీఆర్, నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జుట్టు మహేష్, S/o మొండయ్య, R/o. అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబర్ 692, దీని యొక్క విస్తీరం 250.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబర్ 493, అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తన భాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 28-03-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311301

CHANGE OF NAME

★Kokkula Manvith, H.No. 1-4-10, Venkampet Road, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed as Kokkula Vasista Bhargava.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం

కోనరావుపేట, మార్చి 28: మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యమని ఏఎస్ఐ ప్రమీల పేర్కొన్నారు. కోనరావుపేట మండల కేంద్రంతో పాటు శివంగాళపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే ఏ విధమైన వేధింపులతో ఇబ్బందులు ఎదుర్కొంటే నిర్భయంగా షీటీమ్స్ సంప్రదించాలని సూచించారు. ఆదపసమయాల్లో నేరుగా గానీ 8712656425 ఫోన్ నంబర్ లేదా డయల్ 100కి కాల్ చేసి తమ సమస్యలను చెప్పవచ్చని సూచించారు. ఇక్కడ షీ టీమ్ సభ్యులు ప్రియాంక, రమదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కోసమే వృద్ధాశ్రమం

ఎల్లారెడ్డిపేట, మార్చి 28: అభాగ్యులు, ఆదరణకు నోచుకోని వృద్ధుల కోసమే మండెపల్లి, ఎల్లారెడ్డిపేట లో వృద్ధాశ్రమాలు ఉన్నాయని కోఆర్డినేటర్ ముచ్చ మమత తెలిపారు. గురువారం జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం ఆదేశాల మేరకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద నిరాధరణకు గురైన వారి వివరాలు సేకరించారు. ఎవరైనా నిరాశ్రయులు, నిరాధరణకు గురైన వారు ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. వివరాల కోసం నంబర్లను (8723293567, 8688716315) సంప్రదించాలని తెలిపారు.

ఆధారాలు లేకుండా

నగదు తరలిస్తే సీజ్ చేస్తాం

- జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- పెద్దమ్మ స్టేజీ వద్ద చెక్‌పోస్టు తనిఖీ

గంభీరావుపేట: పెద్దమ్మ స్టేజీ వద్ద చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

గంభీరావుపేట, మార్చి 28: సరైన ఆధారాలు లేకుండా ₹50వేలకు మించి నగదు తరలిస్తే సీజ్ చేయాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. పెద్దమ్మ స్టేజీ వద్ద చెక్‌పోస్టును అదనపు కలెక్టర్ పీ గౌతమితో కలిసి గురువారం తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ భూపతి ఉన్నారు.

తాగునీటి సరఫరాకు పటిష్ట కార్యాచరణ

కలెక్టరేట్, మార్చి 28: వేసవిలో సమృద్ధిగా తాగునీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి సరఫరా, స్థితిగతులపై మండల స్థాయి, మున్సిపల్ అధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువ చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటే ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేయవచ్చని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నీటిని సరఫరా చేయాలని, నీటి వృథాను అరికట్టాలని కోరారు. అవకాశం ఉన్న చోట హ్యాండ్ పంపులు, నీటి సరఫరా మోటర్లను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్పీసీఈవో ఉమారాణి, డీపీవో వీరబుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈలు జానకీ, విజయ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఈఈలు, ఎంపీవోలు, ఏఈఈలు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య ఉండొద్దు

వీర్నపల్లి, మార్చి 28: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు వన్‌పల్లిలో అదనపు కలెక్టర్ పీ గౌతమితో కలిసి గురువారం పర్యటించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి తాగునీటి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వేసవిలో సమస్య లేకుండా ప్రత్యామ్నాయాలపై దృష్టిపెట్టాలన్నారు. వన్‌పల్లిలోని పోలింగ్ కేంద్రంలో వసతులపై ఆరాతీశారు. అలాగే వన్‌పల్లిలోని నర్సరీని పరిశీలించి మొక్కలు రకాలు, సంరక్షణ చర్యలపై కార్యదర్శి ప్రవీణ్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపీడీవో సత్తయ్య, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీవో నరేశ్, తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్
- కేంద్రాల బాధ్యులతో సమావేశం

కలెక్టరేట్, మార్చి28: జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ భీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్రాలను అధికారులు, ఆయా శాఖల బాధ్యులు మాత్రమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కేంద్రాల్లో తప్పని సరిగా టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టర్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తేమశాతం 17ఉండేలా చూసుకుని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రైతులు కేంద్రాలకు ధాన్యం తేవాలన్నారు. కోతలు మొదలైన దృష్ట్యా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, మేనేజర్ జితేంద్రప్రసాద్, డీఎంవో ప్రవీణ్‌రెడ్డి, డీఆర్డీవో శేషాద్రి, డీటీవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్

కార్యవర్గాల ఎన్నిక

గాంధీ చౌక్, మార్చి 28: సిరిసిల్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోర్నాల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పాతూరి దుర్గారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగళపల్లి వెంకటి, సంయుక్త కార్యదర్శిగా బాలసాని నాగరాజు గౌడ్, కోశాధికారిగా బిట్ల విష్ణు, క్రీడా కార్యదర్శిగా గుడ్ల కిషన్, లైబ్రరీ కార్యదర్శిగా గుండెల్లి శశాంకం, మహిళా ప్రతినిధిగా మంద పుష్పలత ఎన్నికయ్యారు.

వేములవాడ, మార్చి 28: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గుడిసె సదానందం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి విద్యాసాగర్‌రావు గురువారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ప్రతాప సంతోష్, ప్రధాన కార్యదర్శిగా అవధూత రజినీకాంత్, సంయుక్త కార్యదర్శిగా శంకర్, లైబ్రేరియన్ కార్యదర్శిగా మనోహర్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా సంపత్‌కుమార్, మహిళా ప్రతినిధిగా అన్నపూర్ణ, కోశాధికారిగా బొడ్డు ప్రశాంత్‌కుమార్, సీనియర్ కౌన్సిల్ సభ్యులుగా పంపరి శంకరయ్య, జే శంకర్, సుజాత, జూనియర్ కౌన్సిల్ సభ్యులుగా నవీన్, రాకేశ్, వంశీకృష్ణ ఎన్నికయ్యారని తెలిపారు.

టీ కేఫ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

రుద్రంగి, మార్చి 28: వేములవాడలో రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి-మహేశ్ నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం హాజరయ్యారు. తిరిగి బాల్కొండ వెళ్తుండగా, మండల కేంద్రంలోని టీ కేఫ్ వద్ద ఆగి కాసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. ఇక్కడ మార్క్‌ఫెడ్ మాజీ చెర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మానాల పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, నాయకులు బాధనవేని రాజారాం, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, చెప్యాల గణేశ్, కాదాసు లక్ష్మణ్, బాబా, బండారి నర్సయ్య, దేవేందర్, దయ్యాల నారాయణ, జూల భూమయ్య, తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా ఆదిదంపతుల కల్యాణం

- శివనామస్మరణతో మార్మోగిన రాజన్న క్షేత్రం

వేములవాడ టౌన్, మార్చి28: వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో ఆదిదంపతుల కల్యాణోత్సవం అశేష భక్తజనుల మధ్య గురువారం నేత్రపర్వంగా సాగింది. ఉదయం 10.50గంటల మధ్యాహ్నం 12.05 గంటల వరకు అభిజిత్ లగ్న సుముహూర్తమున దాదాపు రెండున్నర గంటలపాటు స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపించగా, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై వేడుకను తిలకించారు. స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, ఆస్థాన వేదపండితులు కల్యాణాన్ని నిర్వహించారు. శివకల్యాణం అనంతరం రాత్రివేళలో ఆదిదంపతులు హంస వాహనంపై భక్తులకు దర్శనభాగ్యం ప్రసాదించారు. వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేష్, తదితరులు హాజరయ్యారు.

వేములవాడ టౌన్: రాజన్న ఆలయ ప్రాంగణంలో ఆదిదంపతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

చందుర్తి, మార్చి 28: మూడపల్లిలో అతి పురాతనమైన శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, కల్యాణోత్సవాన్ని వీక్షించారు.

వేములవాడ టౌన్: రాజన్న ఆలయ ప్రాంగణంలో ఆది దంపతుల కల్యాణోత్సవానికి హాజరైన శివపార్వతులు

విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన విప్

చందుర్తి, మార్చి 28: మల్యాలలో హనుమాన్ విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, తదితరులు ఉన్నారు.

నేతన్నల అన్నదానం

రాజన్న సిరిసిల్ల, మార్చి 28 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లలో నేతన్నలు రోజుకో తీరుగా ఉద్యమం చేస్తున్నారు. బుధవారం భిక్షాటన చేసిన నేతన్నలు, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం చేనేత జౌళిశాఖ కార్యాలయం ముందు అన్నదానం చేశారు. వస్త్ర పరిశ్రమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మూషం రమేశ్, కోడం రమణ, ఉడత రవి, ఎల్లారెడ్డి, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నేతన్నలు

కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, మార్చి 28: క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని రేణుకామాత ఫంక్షన్‌హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫిర్యాదు స్వీకరణ నుంచి కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి, కోర్టులో నేరస్తులకు శిక్షలు పడేవిధంగా చూడాలన్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరణ మొదలు అందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఇక్కడ ట్రెయినీ ఎస్పీ రాహుల్ రెడ్డి, ఏఎస్పీ చంద్రయ్య, సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్‌బీ సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

1న ట్రస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన

వేములవాడ, మార్చి 28: వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనం, వాసవి మాత గణపతి దేవాలయాల నిర్మాణానికి ఏప్రిల్ 1వ తేదీన శంకుస్థాపన ఉన్నందున విజయవంతం చేయాలని సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి పవన్ కుమార్, సభ్యులు కోరారు. గురువారం వేములవాడలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

రైతులకు మెరుగైన సేవలందిస్తాం

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, మార్చి 28: సహకార సంఘం సభ్యుల సహకారంతో రైతులకు మెరుగైన సేవలందిస్తున్నామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి కొండూరి హాజరై, మాట్లాడారు. నష్టాల్లో ఉన్న సంఘాలు నేడు సభ్యుల సమష్టి సహకారంతో లాభాల్లో ఉన్నాయని తెలిపారు. గంభీరావుపేట సంఘం ద్వారా 2017లో రైతులకు ₹6కోట్ల పంట రుణాలు ఇవ్వగా, 2023లో ₹11కోట్లు అందించామని, ఐదేండ్లలో రెట్టింపు ఆదాయాన్ని సమకూర్చుకున్నామని చెప్పారు. సంఘం ద్వారా గోరంటాలలో గోదాం, రైస్‌మిల్లు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. సంఘం ఆదాయం పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్న పాలకవర్గం, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, సెస్ డైరెక్టర్ గొరెనేని నారాయణరావు, సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సంఘ సలహాదారు పురం సత్యంరావు, డైరెక్టర్లు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, రాజవీర్, ఎల్లవ్వ, చెరుకూరి మురళి, రాజిరెడ్డి, నర్సయ్య ఉన్నారు.

సెస్ సంస్థకు చేయూతనిస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల, వైస్ చైర్మన్ తిరుపతి

రాజన్న సిరిసిల్ల, మార్చి28 (నమస్తే తెలంగాణ): సెస్ సంస్థ బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హామీఇచ్చారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి గురువారం హైదరాబాద్‌లో మంత్రిని కలిశారు. సెస్‌ను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేయాలన్న ఈఆర్‌సీ చేసిన ప్రతిపాదనలను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2.98లక్షల మంది వినియోగదారులతో 2.56లక్షల విద్యుత్ కనెక్షన్లు కలిగి, ₹6,14.81 కోట్ల పైచిలుకు సభ్యుల వాటాధనంతో సేవలందిస్తున్నట్లు వారు మంత్రికి తెలిపారు. సెస్ అప్పుల్లో ఉందన్న వాదన సత్యదూరమన్న వివరాలను అందించారు. సెస్‌ను